## మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ప్రకటన సంఖ్య డి/240/2017 తేదిః 14-02-2017

### మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7వ తరగతిలో 2017-18 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటన

1. మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల, బాలికల పాఠశాలల్లో 2017-18 విద్యా సంవత్సరానికిగాను 6వ, 7వ తరగతి (ఇంగ్లీషు మీడియం)లో ప్రవేశం కొరకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మరియు ఇబిసి లకు చెందిన తెలంగాణలోని 31 జిల్లాల విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. **తేది 16-04-2017** నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడతారు.
2. ప్రవేశమునకు అర్హత :
   a) 6వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2016-17 సం.లో 5 వ తరగతి చదువుతూ ఉండాలి.
   b) 7 వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2016-17 సం.లో 6వ తరగతి చదువుతూ ఉండాలి.
   c) విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2015 -16 మరియు 2016-17 విద్యా సంవత్సరములలో నిరవధికంగా విద్యను అభ్యసించి ఉండవలెను.
3. విద్యార్థుల తల్లిదండ్రుల/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.1,50,000/- పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2,00,000/- కు మించరాదు. దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
4. **దరఖాస్తు చేయు విధానంః** అభ్యర్థులు పై అర్హతలను పరిశీలించుకుని సంతృప్తి చెందిన తరువాత ఏదేని PAYMENT GATEWAY ద్వారా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ రూ. 50/- చెల్లించి, mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తేది 16-02-2017 నుండి 28-03-2017 లోగా దరఖాస్తు చేసుకోవాలి.
5. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ తేది 06-04-2017

పూర్తి వివరాల కొరకు ఏదైనా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం నందు కానీ హైదరాబాద్, రూం. నెం. 206, 2వ అంతస్తు, డి. ఎస్. ఎస్. భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ లో గల సంస్థ కార్యాలయంలో, కార్యాలయ పని వేళల్లో స్వయంగా కానీ లేదా ఈ క్రింది ఫోన్ నెంబరులో సంప్రదించగలరు. 040-23322377.

సం/- మల్లయ్య బట్టు,
కార్యదర్శి,
మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్